గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర ఆశ్వయుజ శు॥ ౩ బుధవారము (౨౮ సెప్టెంబరు ౧౯౨౭) { సంచిక ౮౦

జీవదయాప్రచారము

తెనాలి

—

దేవీ పేరను క్రూరముగ హత్యగావింపబడు చున్న మూగ పశువులను రక్షించుటకై ప్రజలలో సాత్త్విక దేవీ పూజా ప్రబోధము చేయుటకును, మా పురమందున్న జైన్ శ్వేతాంబరీ సంఘమువారి కోరికపైన, హైదరాబాదు నుండి శివ్రశ్రేష్టి భాగ్యరెడ్డి వర్మ గారును, బెంగుళూరు నుండి శ్రీ స్వామి శుద్ధానంద భారతి వారును, మద్రాసు జీవరక్ష జ్ఞాన ప్రచారక సభనుండి ముగ్గురు యుపదేశకులును, హైదరాబాదు నుండి భజన మండలివారును, యీ నెల 15వ తేదీని మా తెనాలి పురము దయచేసి యున్నారు. దేవీ పూజ అమావాస్య నంతరము జరుపబడునని తెలియుచున్నది. అంతవరకు వీరు మా గ్రామమున హింసా నివారణ ప్రచారము సలుపుటకు సంసిద్ధులై ప్రబోధము గావించు చున్నారు. 17. 9. 1927 తేదీ సాయంత్రము నాలుగున్నర గంటలకు గాంధీచౌకమందు మ. రా. శ్రీ. పి. ఆంజనేయులు M. L. C. గారి అధ్యక్షత్వము క్రింద „సాత్త్విక దేవీపూజా ప్రబోధము'' గూర్చి యొక బహిరంగ సభ జరుప బడెను.

దాదాపు రెండు వేలకు పైగా ప్రజలు సభకు దయచేసిరి. హైదరాబాదు నుండి వచ్చిన శాదేపల్లి శాలయ్యగారిచే జగన్మాతా ప్రార్థన జరిగిన పిమ్మట సభ ప్రారంభింప బడెను. తదనంతరము అధ్యక్షుల యొక్క ప్రారంభోపన్యాసము జరిగెను. వీరు అనేకమైన శాస్త్రానుకూలపు వాక్యములచే తమ యుపన్యాసమును ప్రజలకు వినిపించిరి. పలుగ్రామములనుండి, అహింసా ప్రచారకులను సభాసదులకు తెలియపరచి యున్నారు. అధ్యక్షుల యుపన్యాసానంతరము హైదరాబాదు నుండి దయచేసిన శ్రీ భాగ్యరెడ్డి వర్మగారు మూగ పశువులయొక్క యెడల సభలో తమగంభీరమైన యుపన్యాసము వలన మనవి చేసి సభాసదు లందరకు కండ్లనుండి యశ్రువులు రాలునట్లు చేసిరి. వీరి యొక్క కరుణారస యుపన్యాసము చాలామంది ప్రజలకు మూగ పశువులయందు జాలి గొల్పియున్నది.

అనంతరము శ్రీ స్వామి శుద్ధానంద భారతి వారుపన్యాసము యింగ్లీషున ప్రారంభించిరి. కొంతసేపటికి వర్షారంభమైనందున సభ నాటి దినమునకు ఆపివేయ బడి మరునాడు జరుగు నటుల అధ్యక్షులచే వినిపింపబడెను.

—

మరునాడు 18 వ తేదీ సాయంత్రము నాలుగున్నర గంటలకు మరల సభ సమావేశ మయ్యెను. గత సభకు వచ్చినవారికన్న ఎక్కువగ ప్రజలు దయచేసిరి. అధ్యక్షులు కొంత ముచ్చటించిన పిమ్మట, శ్రీ స్వాములవారి యుపన్యాసము యింగ్లీషున ప్రారంభింప బడెను. శ్రీవారి యుపన్యాసము తెలుగున తర్జుమాచేసి అధ్యక్షులు ప్రజలకు వినిపించియున్నారు. స్వాములవారు వేదగ్రంథములనుండియు ఉపనిషత్తుల అనేకమైన నీతివాక్యములతో మూగపశువులను అమ్మవారికి బలి నిచ్చుట వలన మహా ఘోరపాపము సంభవించునని ఎలుగెత్తి యుపన్యసించి యున్నారు. దాదాపు ఒకటిన్నర గంట కాలము స్వాములవారు యుపన్యాసము చేసిరి. శ్రమయని యెంచక బహుశ్రద్ధతో అధ్యక్షులవారు శ్రీవారి యుపన్యాసమును తర్జుమాచేసి ప్రజలకు వినిపించినందులకు మే మెంతయు వందనము అర్పించ గలియున్నది.

తరువాత శ్రీ భాగ్యరెడ్డి వర్మగారు యుపన్యాసమును ప్రారంభించిరి. నోరులేని జీవులను అమ్మవారికి బలినిచ్చుటచే గలుగు పాపమును, ఫలపుష్ప నైవేద్యములతో తల్లిని కొల్చుటచే గలుగు లాభమును యనేకమైన భావి ప్రపంచక యుదాహరణములతో సభికులయొక్క గుండె కరుగునట్లు కరుణారస మొల్కవించు నటుల గంభీరోపన్యాసము చేసిరి. వీరి యుపన్యాసము వినిన ప్రజలనేకులు, వెంటనే తమ మనసు మార్చుకొని, సాత్త్విక దేవీ పూజ చేయగలము, కటిక గుండెలైయున్న కొందరు పరమునకై ప్రవహించుచు, నాటిదినము సభలో కంటతడి పెట్టనివారు లేరని నేను చేయగ వ్రాయ నక్కరలేదు.

ఆహా హా! యిట్టి ప్రచారకులున్న గదా మన భారతభూమి పవిత్రవంతమై ప్రకాశించ గలదు. భారతదేవి యిట్టి సుపుత్రులు తన గర్భమున జనించిరని నిజముగ గర్వించుచున్నది. సభ జయజయ ధ్వానములతో రాత్రి 8—30 గంటలకు ముగింపబడెను.

పురవీథులందు ప్రచారము

హైదరాబాదునుండి దయచేసిన ఎస్. పి. సి. ఎ భజనమండలివారును శ్రీ స్వాములవారును, భాగ్యరెడ్డి వర్మగారును, యింకా యితర అహింసా సంఘాభిమానులతోను, వివిధ రంగుల నీతిబోధకములుగల జండాలతోను పురవీథులవెంట వీరు ప్రచారము చేయుచున్నారు. భజనమండలివారి నాయకులగు శ్రీ మాటూరి బలరామ్ గారు (హైదరాబాదు) హార్మోనియము మీద కరుణారస మొలకించు పాటలను గానము చేసియున్నారు. వీరు దాదాపు తొమ్మిది సంవత్సరముల నుండి అహింసా ధర్మబోధకులగు శ్రీమాన్ శివ్రశ్రేష్టి భాగ్యరెడ్డి వర్మగారికి చేదోడై సహాయ మొనరించుచున్నట్లు తెలియుచున్నది. వీరితో యేకీభవించిన ఫిడేలు, క్లారినెట్, తబ్లా, నగారసట్టు మొదలగు వాయిద్యపరులు, మా జీవరక్షణ ప్రచారమునకు తోడ్పడి ప్రచార మొనరించుచున్నారు

శ్రీ పరమేశ్వరుడు మూగజంతు హింసా నివారక సంఘసేవకులకు వీరికి పూర్ణాయువు నిచ్చి, ఘనమైన వీరి యుద్యమము నిర్విఘ్నముగ జరుగునట్లు ఆశీర్వదించుగాక. తెనాలిలో నున్న సాంఘిక సేవకులును, మునిసిపల్ చైరుమేనుగారగు మ రా॥ శ్రీ

నేని రామస్వామి చౌదరిగారును, వు రా శ్రీ ఆం జనేయులు M L C గారును తెనాలి శ్వేతాంబరీ సంఘమువారును ఇతర ప్రాంతములనుండి దయచేసిన అహింసా ధర్మబోధకులకు తగినరీతి సహా య మొనరించి మూగజీవుల యుత్సవమున కంత యు సహకారు లైనందుకు వందనము లర్పించు చు తెనాలి పురము వినుతించును

21 9 1927 తేదీ బుధవారము తెనాలి మున్సి పల్ చైర్ మేన్ గారగు శ్రీశ్రీ నేని రామస్వామిచౌద రీగారి అధ్యక్షతక్రింద గాంధీచౌక్ వద్ద ఒక గొప్ప బ హిరంగసభ జరుపుటకు ఏర్పాటు చేసియున్నారు ఈ ప్రచార మింకను 5 6 దినముల వరకు జరుగునని తెలి యుచున్నది

అహింసాధర్మ తత్వమును బోధించి, మూగజీ వులను జీవయాగ బలులు సర్పించకుండ ప్రజలతో వి శ్వాలి ఆలజడి గొల్పిన హైదరాబాదు ప్రచారకులను మరియు నష్టకష్టములకోర్చి ప్రచారకులను పంపి తో డ్పడిన సేట్ గణేశమల్ సింఘీ గారికిని మా తెనా లి గ్రామవాసు లెంతయు వందనము లర్పించు చు న్నారు

ఆ పైన వివిధములగు కర పత్రములను గోడలపైన అంటించే పెద్ద బొమ్మలుగల కాగితములను, మూగలకు ప్రచారకులను పంపుచున్న మద్రాసు జీవర క్ష జ్ఞానప్రచారక పరిషద్వారికెంతయు వందనీయులు దీని స్థాపకులగు శ్రీముని శ్రీగంభీర విజయుల్గారి కవశ్యము నమస్కరింప వలెయున్నారు ఇటువంటి మరచి ఇట్టి యుద్యమమున కయ్యె కర్చులు నెత్తి ధరించుచు, వేల కు వేలు కరపత్రములను వివిధరకములుగ ముద్రించిరచి పంచిపెట్టుచున్న తెనాలిశ్వేతాంబరీ సంఘము వారికి తెనాలిపురవాసు లెంతయు కృతజ్ఞులై యు న్నారు

తెనాలి పురవాసి

హుజూరాబాద

(ఒక విలేఖరి)

మార్పు

ఈ తాలూకా తహసీలు దారులగు మార్వీ సయ్యాదు అహమదు సిద్దిఖి సాహెబ్ గారు కరీంనగరము జిల్లా మాలు మదద్గారిపైన మార్పుబడి వచ్చిన తమ పదవిని స్వీకరించుటకు కరీంనగరము వెడలిరి

వీరు తమ ఎపుడును సద్వర్తనతో నెరవేర్చి తా లూకాలోని ప్రజాస్తుతికి పాత్రులయిరి మంచి న్యాయశీలురుగ నుండిరి వీరి స్థానమున క్రొత్త తహ సీలుదారు లెవరును వచ్చి పదవిని స్వీకరించ లేదు తహసీలు పేష్కారులే తాత్కాలికముగ ఈ పని నెరవేర్చుచున్నారు. వీరి స్థానమున నెవరు వచ్చెదరో తెలియలేదు నూతన తహసీలుదారు గారు గూడ వీరి వలెనే కీర్తిని సంపాదించెదరని యాశించుచున్నాము.

కలరా

ఈ వ్యాధి ప్రస్తుతము తగ్గుఅయినది

సప్తప్రహారము

అదా ౧౦ వ తేదీన ఇచ్చట సప్తప్రహారము జరిగి మరునాడు బ్రాహ్మణులకు సంతర్పణ జరిగినది

గ్రంథాలయము

శ్రీ విశ్వేశ్వరాంధ్ర గ్రంథాలయము యొక్క వార్షికోత్సవము గత మొహర్రం సెలవులయందు జరి పిన బాగుండెడిదని సూచించియుంటిమి కాని కా ర్యనిర్వాహకులు తగుశ్రద్ధవహించినట్లు కనబడదు వా ర్షికోత్సవము జరుపుటయందు కార్యనిర్వాహకులికను శ్రద్ధ వహించెదరు గాక!

పోలీసు సర్కులు సా॥ గారు

పోలీసు సర్కులు సాహెబ్ గారగు బాల్ కిషన్ గా రు ఉన్నత విద్యాభ్యాసమునకై పంపబడిరి గదా వారి స్థానమున ఇచ్చటి ముంతెజాలగు మార్వీ అబ్దుల్ కరీం సాహెబ్ గారు తాత్కాలికముగా ఈపదవిపై నియో జితులైరి వీరును తమ వినయసౌశీల్యాది గుణంబుల తో బాల్ కిషన్ గారికి సాటివచ్చెదరని తలంచుచు న్నాము

సంపూర్ణమద్యపాన నిషేధము

మైసూరునందు శాసనసభ, ఉపసభ్యులతో ఆయు ... సమావేశమైరి, శ్రీరంగరావు తీసుకువచ్చిన తీర్మానమునకై ప్రయత్నింప వలయునని వారు కోరిరి. ఈ కార్యమునకై ద్రవ్యము లేక పోవును గాన ఇట్టిదని చెప్పుట పొరపాటు. పాలకుల శ్రద్ధ ... ముఖ్యముగా కావలసియున్నది. ... నష్టము అపరిశుద్ధపర చనుండిన అన్న దియు చక్కగునదియు. పలుంటీసుల ... జనులు మద్యపానముల త్రాగకుండ ప్రబోధింప వలయునని యు, కార్యకులు సంపూర్ణముగ మద్యము నిషేధించుటకై ప్రయత్నింపవలయునని సూచించిరి.

లజపత్ రాయిగారి నూతన గ్రంథము

లాలా లజపత్ రాయిగారు మిస్ మేయో భారత మాత గ్రంథమునకు జవాబుగ నొక గ్రంథము వ్రాయు చున్నారట.

కాంగ్రెసునందు అందరిని చేర్చుకొన వలయును

మంత్రులగు రంగస్వామి అయ్యంగారు కాంగ్రెసునందు అన్ని పార్టీల వారికి తావొసంగ వలయుననియు. ఒక ప్రత్యేక పార్టి సంస్థగ నుండ రాదనియు, పారతంత్ర్య దేశమగు మన భారత దేశమున ఇట్టి పర్వ పార్టీల సంస్థ నుండుట అవసర మనియు సూచించిరి.

ఖరగ్పూరు కార్మికులు

ఖరగ్పూరులో కొందరికి అగ్రిమెంటు జీతము లు దొరకలేదు. ఖరగ్పూరు సంఘసమావేశము జరుప బడి ఆయదు శాసన సభవారు నిర్ణయము గావింప వలయునని తీర్మానింప బడెను. రేయుమంది కార్మికు లు ... ఇంజను పద్దకు వెడలి నోటీసులు తొలగించుటకై కోరిరి. కాని వారు ఏమియు చేయజా లరని నుడివిరి. స్త్రీలు నల్లని జండాలతో యూరోపీ యుల కొందరు స్త్రీలు తినుటకు లేదని విలపించు చుండిరి.

చిత్రకళా ప్రదర్శనము

బొంబాయినందు చిత్రకళా ప్రదర్శనము బర్వా ని మహారాజా గారిచే తెరువబడినది.

హాంకాంగునందు అలజడి

సాయుధులగు నొక చీనావారి గుంపు బ్రిటిషు కన్సె షను బయట ఆరెస్టు చేయబడి యున్న నొక కమ్యూ నిష్టు నాయకుని చెరనుండి విముక్తి గావించిరి. అయు ద్ధ శాసనము ప్రకటింప బడినది. బ్రిటీషు అధికారులు తమ స్టీమరునుండి ౫౦ మంది సైనికుల దింప గోరిరి. చీనా సైనికులు వచ్చిరి. అంత పోరాటము జరిగెను. కొందరు కాల్పబడెను. ఒక చీనా ఓడ మునిగి మర ణించెను. ఇప్పుడు పరిస్థితులు చక్కబడు చున్నవి.

సక్లత్వాలాగారి సందేశము

సక్లత్వాలాగారు భారతీయ నాయకులకు సం దేశము పంపి యున్నారు. అందువారు కార్మికులను, ... వారలను, అభివృద్ధి పరచుటకై తమకు సహాయము ... యున్నదనియు, కాంగ్రెసునందు స్వరాజ్యమునకు ... లేకమున్న ... ప్రచారము ... కనపరచవలయునని ... సూచించిరి.

చీనాలో వెండి విక్రయించుట

ఐరోపాయుమందు హిందూస్థానా ప్రతిక కం పెని తంతి వార్త వలన భారత ప్రభుత్వమువారు చీనా యందు వలువడి లక్షల వెండి విక్రయించు చున్నారని తెలియు చున్నది.

భారత దేశ ఆర్థిక శాఖామంత్రి

సర్ బేసిలు బ్లాకెటు గారు డిసెంబరు నెల ఆఖరులోనో లేక ఏప్రిల్ మాసమునందో, తమ పద వికి రాజీనామా నొసంగెదరట. అప్పుడు ఖాళీయున్న స్థలమున సర్ హిల్టన్ యంగు గారు నియమింప బడు దురని వదంతి గలదు.

క్రిమినలు చట్టము సవరణబిల్లు

భారత శాసన సభయందు సర్ హరిసింగు గౌ డు గారిచే యుపపాదింప బడిన సివిల్లు ఆమోదింప బడినది, కాని రాజ్య సభయందు వీగిపోయెను, అం దుచే శాసనసభ్యులు కొందరు రాజప్రతినిధి గారిని రెండు సభల సభికుల సమావేశ పరచుటకై కోరిరి

౯౦ రోజులు ఉపవాసము

కర్నూలునందు రికార్డో సక్సేనా గారు ౫౦ ది వసముల ఉపవాసము సెప్టెంబరు ౩ వ తేదికి ముగించిరి. ఆరంభమున వారు ౧౦ స్టోనులు ౫౦ పౌండ్లు బరువు నుండిరి. సెప్టెంబరు ౩ వ తేది ౫ స్టోనులు ౩ పౌం డ్లుండిరి. వీరు నిత్యము ౨౦ సిగరెట్లును ఆయసో డా బుడ్లును త్రాగుచుండిరి.

బర్కెన్‌హెడ్ గారి విరామము

భారత దేశమునందలి వలవల సహాయనిధికి బర్కెన్‌హెడ్ ప్రభువుగారు పదిపౌండ్లు నొసంగిరి.

బానిసల విముక్తి

పశ్చిమ ఆఫ్రికానందు ౧౯౨౮ సంవత్సర జన వరి నుండి బానిసలు విముక్తి గావింప బడుదురు. బానిస తనము శాసనము తొలగింప బడినది.

గృహముల కంట్రాక్టు

మహాత్మా గాంధీగారు కొనదు కొరకై వంది తరి సంపాదించిరి.

నాకు స్వరాజ్యము గూర్చిన పిచ్చి ఇంకను తగ్గ లేదు. కాని పరమేశ్వరుడు శక్తి నొసంగెను, నాకరి ర మున్నప్పుడు నుండుటచే ప్రయత్నింప జాలకున్నాను. ... మీరు మీగృహములందు దవసరముగు కట్ట సామానులు సష్టి చేయుట కొరకు వాని కంట్రాక్టు పైనిచ్చిన మీరు వెచ్చించు సైకము యొక్క పదియవ భాగముతోనే అన్నియు సమకూర్చి యుండు వాడను. ఓ చలన మంచి సర్టిఫికెట్లు పొందియుండువాడను. మీరొక అలయము కట్టించిన అందు పరమేశ్వరుడుం డునని తలంచు చున్నారు. ఇదియొక భ్రమ. హిందూ స్థానమునందు పరమాత్ముడు లేని అలయముల నెన్ని యో జూచియున్నాను. అవి యిప్పుడు అపవిత్ర స్థల ములుగ మారినవి. కనుక ముఖ్యముగ అన్నమో రామ చంద్రయని విలపించుచున్న వారికి సహాయపడుట మ ఖ్యావసరము. ఇదియే యిప్పుడు భారతదేశమునకు గా వలసియున్నది.

బహిరంగ సభలు ఆపివేయ బడుట

లాహోరు నందు రెండు మాసములు వరకు బహిరంగ సభలు జరుపకుండ మేజిస్ట్రేటుగారు ప్రక టించిరి.

రాజపాలుగారిని చంప ప్రయత్నించుట

రంగీలా రసూలు అను పుస్తక ప్రచురణకర్త రా జపాలుగారిని ఖుదాబక్షు అను మహమ్మదీయుడు గాయ పరచెను. ... తన దుకాణము ... కుట నిలచి యుండగ ఖుదాబక్షు హిందూ సాధు వేషమున వచ్చి ఆ పుస్తకము ఆప్పుమని అడిగెనట. అతను చూపుటకై ప్రయత్నించు చుండ ఖుదాబక్షు కత్తితో పొట్టలో పొడిచెను. మూడు గాయములు తగిలినవి. ప్రాణాపాయకరమైనవి కావని పోలీసు వా రు అరెస్టు చేసిరి

ఇండియా చైనా కరపత్రము

చీని ప్రచురించిన ప్రకాశకులగు ఎస్. ఎస్. మిర్జాకరు గారిని, ప్రింటరులగు చిటేలు గారిని బొం బాయి ప్రభుత్వము వారు అరెస్టు చేసిరి.

నేటాలు భారతీయులు

నేటాలు నందలి భారతీయుల విద్యా పరిస్థితు లు తెలిసికొనుటకై నొక కమిషను యేర్పాటు చేయ బడినది. నేటాలు రాష్ట్రసభ వారి కోరికపైన భారత ప్రభుత్వము వారు విద్యావిషయము అందనుభవజ్ఞులగు నొక సభ్యుని పంపనున్నారు.

దసరా దర్బారు

మైసూరునందు సెప్టెంబరు ౨౩ తేది దసరా దర్బారు జరిగినది అధికారులును, ప్రజలును, సభకు వచ్చియుండిరి. పూజ జరిగిన పిదప మహారాజా గారు సింహాసన మధిష్టించిరి తరువాత నజరులు అర్పింపబ డెను.

పరిశ్రమల ప్రదర్శనము

అఖిలభారత పరిశ్రమల ప్రదర్శనము మైసూరు నందు తెరువబడినది బొంబాయి, హైదరాబాదు నుం డి వివిధ పరిశ్రమల వస్తువులు వచ్చినవి. కద్దరు వివిధ రకముల బట్ట విక్రయింప బడినది.

గుఱ్ఱములపై ప్రపంచయాత్ర

జానుబెడిక్సాన్ గారు భార్యతో సహా ౧౦ సంవత్సరములలో ప్రపంచ యాత్ర చేయుటకై గుఱ్ఱ ములపై బయలుదేరి ఆస్ట్రియా మొదలగు దేశముల తిరిగి లాహోరువచ్చిరి.

సరిహద్దు రాష్ట్రముల యందలి హిందువులు

ఇచటి హిందువుల దురితికి మహమ్మదీయుల మతావేశమే కారణ మనియు, మహమ్మదు మతా వేశము పురికొల్పుటకు కారణ భూతుడనియు, భా యి పరమానందుగారు ప్రకటించి యున్నారు.

యుద్ధముల అప్పుడల

పోలండు రాజ్య కాంక్షతో ఎవరును యుద్ధ ము చేయ రాదనియు, అట్టి యుద్ధములు నిషేధమని తెలిపిన సూచనలు జాతి సమితి ఏకగ్రీవముగ అంగీక రించెను.

సిమ్లా ఐకమత్య మహాసభ

గోవధ గురించియు మసీదుల యొద్ద మేళ ములు వాయించు సమస్య గురించియు రాజీ కుదుర లేదు. అందుచే సెప్టెంబరు ౨౩ తేది సభ అవ్రుదల చేయబడినది. మూడువారముల లోపుగ జిన్నా గారి ప్రత్యేక సభను సమావేశ పరుప వలయుననియు, హిందువులు మహమ్మదీయులు విశ్వాసము విడువ కుండ ... వలయుననియు, తీర్మానములు గావింప బడెను.

గోలకొండ పత్రిక
ప్రభవ సంవత్సర ఆశ్వయుజ శు॥ ౧
బుధవారము

ఉన్నతాధికారుల పర్యాటనము

మన రాష్ట్రమునందు కూడ బ్రిటిష్ ఇండియాలోను వలె మంత్రులు పర్యటనము జేయు చున్నారు. మాలు శాఖా మంత్రులును, న్యాయశాఖా మంత్రులును, కొన్ని జిల్లాలు వీక్షించి వాని అభివృద్ధి కొఱకు తగు సూచనలు గావించి యున్నారు ప్రభుత్వ సభాధ్యక్షులగు మహారాజా సర్ కృష్ణప్రసాద్ బహాదురు యెమినుస్సల్తనత్ ఇటీవల మహబూబు నగరము వెడలి యుండిరి కదా. వారిప్పుడు బీదరు జిల్లాయందు పర్యటనము జేయుచున్నారు.

ఉన్నతాధికారులు ప్రస్తుత సమయమున జిల్లాలు వీక్షించి తగు సూచనలు గావించినచో యెంతయో మేలు కలుగుననుటలో సందియము లేదు. మహారాజాగారు ప్రభుత్వ కార్యాలయములు సందర్శించుటయే గాక, ఆయా స్థానముననున్న పాఠశాలలను, సహకార సంఘములను వీక్షించి విద్యార్థులకు ప్రోత్సాహమును, సహకార సభ్యుల కుత్సాహమును కలిగించు చున్నారు. ఒకానొక సహకార సంఘ సభయందు వీరు పాల్గొని ఒక బీదవాని మొదలుకొని ఉన్నతాధికారి వఱకును అందఱును సమానులేయని సూచించి యుండిరి. ఇదే విధముగ ఇతర అధికారులును దౌరా చేయుచున్నపుడు పాఠశాలలు, గ్రంథాలయములు, ఇతర సంస్థలను వీక్షించి తగు అభిప్రాయము లొసంగుచుండ వలయును. బీద సాదల కష్ట నిష్టురములు తెలిసికొన వలయును. ఆర్థిక పరిస్థితులు కనుగొన వలయును. అభివృద్ధి సూచనలు గొన్పించనిచో పై అధికారులకు వ్రాసి వారి యామోదమ్ము పొంది తగు విధానము ప్రవేశ పెట్ట వలయును. ఇట్లు చేయుట వలననే వారి పర్యటనము వలన దేశమునకును, ప్రభుత్వమునకును, లాభము కలుగును కాని వేఁటో కొన్ని అవసర కార్యములను జూచుకొని ఇతర కాలము వేట మొదలగు వానియందును, వినియోగించుట పాడిగాదు.

మహారాజాగారు బ్రిటిష్ ఇండియానందువలె కాల నిర్ణయపట్టిక ప్రకటించుట శ్లాఘ్యముగ నున్నది. ఉన్నతాధికారులీట్టివి ప్రజలకు దెలుప్పు చుంటకిది ప్రశస్తమనియే చెప్పవచ్చును. దీని వలన ఆయా ప్రదేశముల వారు ఆ యధికారి యేయే స్థానమునకు వచ్చునది కనుగొని వారిని దర్శించుటకు సిద్ధముగ నుండ గలరు. తమ మొఱలు విన్నవించుకొన గలుగుదురు. మహారాజా బహాదుర్ వలె ఇతర ఉన్నతాధికారులును వర్తించి తమ దౌరా వలన ప్రజలకును, ప్రభుత్వమునకును లాభము కలుగ జేయుదురని మా ఆశయము.

రామమోహన రాయలు

బహుళభాషా కోవిదులును, గొప్ప వక్తలును, బ్రహ్మ సమాజ స్థాపకులును, అగు రాజా రామమోహన రాయలుగారి వర్ధంతి నిన్న జరిగినది. వీరు కీర్తికాయులై నూరు వత్సరములు గడచినవి. రాజా రామమోహనరాయలుగారు హిందూ సంఘ పునరుద్ధరణమునకై జేసిన ప్రయత్నము చిరస్మరణీయము. వీరు హిందువులలోని జాతి మత భేదాది సంకుచిత స్వభావమును, విగ్రహారాధనాది విశ్వాసములును, వివిధ మతముల వారియందుండ వలసిన యైక్య భావమునకు గల అంతరాయములను తొలగించి పరిశుద్ధాస్తిక భావముతో భారతజాతిని నిర్మాణము జేయుటకు బ్రహ్మ సమాజ మతస్థాపనము గావించిరి. స్త్రీల స్వాతంత్ర్యమునకు దారి చూపినది మన రామమోహనులే. సహగమనమును ఈ మహాశయుడు మాన్పించెను. స్త్రీజాతియందు వీరికి చాల మర్యాద నుండెను. వీరు వంగ భాషయందుత్తమ గ్రంథములు రచించి యాభాషను నవనవాలంకారముల చే నలంకరించెను. వీరి శక్తి [illegible] సాటిలేని కీర్తి గడించినది. రాజా రామమోహనరాయలు జీవితమ్ము అధునిక భారత వర్షముయొక్క చరిత్రమును పవిత్రీకరించినదని చెప్పవచ్చును. కనుక సెప్టెంబరు [illegible] చరిత్రయందు విఖ్యాత స్మరణీయ దినము.

స్థానిక వృత్తాంతములు

రాధేశ్యాము రామాయణము

అయ్యలారా!

శ్రీ ప్రభవనామ సంవత్సర ఆశ్వయుజ శు॥ ౧ పాడ్యమి సోమవారమునకు సరియగు ౧౯-౯-౩౭ సం॥ ౧౯౩౭ తేదీనుండి అక్టోబరు ౯ తేదీ గురువారము వరకు రాత్రి ౯ గంటలనుండి ౧౧ గంటలవరకు తోప్ఖానా సమీపమున నుండబడే శంకరగుహాగు దేవి ఆలయములో శ్రీమాన్ పండిత ఒల్ రాంప్రసాద్ సనాతన ధర్మోపదేశకుల వలన రాధేశ్యాము రామాయణము కాలక్షేపము జరుప బడును భక్తశిఖామణు లందరు దయచేయ ప్రార్థన

నిజాం ప్రభువుగారు

సోమవారము నాడు సాయంకాలము ౫ ౩౦ టలకు శ్రీనిజాం ప్రభువుగారు మక్కామసీదునకు చేలాద్ షరీఫ్ యుత్సవమునందు పాల్గొనుటకై విచ్చేసిరి. ఎనిమిది గంటలకు రాజభవనమునకు వెడలిరి.

వ్యవసాయ శాఖ

ఇటీవల హిమాయత్ సాగరు సమీపమున నెలకొల్పబడిన వ్యవసాయ ఫారము కొఱకు ఒక లక్షపది వేల రూపాయిలు అంగీకరింపబడినవి. దీనిచే నూతనముగ బావులు త్రవ్వుటయును భవన నిర్మాణమును జరుగును.

స్మిత్ గారు

గోరక్షణమునందు ప్రవీణులును, మైసూరు డైరీ ఫారం అధ్యక్షులును, అగు స్మిత్ గారు ఇచటికి వచ్చి హిమాయత్ సాగరు నందలి వ్యవసాయ ఫారమును దర్శించిరి. వీరు ప్రభుత్వము వారికి డైరీ ఫారం స్థాపించుటకు సూచించిరి.

ఉస్మానియా విశ్వ విద్యాలయము

ఇటీవల సామ్రాజ్య విద్యామహా సభయందు యీ రాష్ట్రము పక్షమున పాల్గొని తిరిగి వచ్చిన ఆలీ అక్బరు సా॥ను, మహమ్మదు హుసేన్ సా॥ను అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి సందర్శించగ వారు బ్రిటిషు సామ్రాజ్యమునందలి అన్ని భాగములనుండి వచ్చిన ప్రతినిధులు దేశ భాషలయందు విద్య గఱపుటగూర్చి భారత దేశమున దేశ భాషల ద్వారా విద్య గఱపుటయందు అశ్రద్ధ జేయబడుచున్నదని అభిప్రాయపడిరనియు, కనీసము మాధ్యమిక తరగతులవఱకు దేశ భాషలయందే బోధించవలయుననియు, నుడివిరి. ఆలీ అక్బరు సా॥ ఉస్మానియా యునివర్సిటీ గూర్చి అందరు సదభిప్రాయము కొనిరనియు, డాక్టరు పరంజపే గారు ఉర్దూగూర్చి తీవ్రముగ వ్యతిరేకాభిప్రాయము సూచించుచు ఉర్దూ భాష జన సామాన్య భాషగాదని నుడివిరనియు తెలిపిరి. మహమ్మదు హుసేన్ సా॥ ఇప్పటికి కూడ ఇదే అభిప్రాయము గలదనియు, డాక్టరు పిల్లుగారు ఈ పద్ధతివలన రాజ భాషయొక్క సుగుణము చెడుననియు సూచించిరనియు తెలిపిరి.

సభయందు [illegible] పలువురు జీవ [illegible] సంబంధించినవలయునని [illegible] విద్య ప్రవే[illegible] భారత దేశమునందు [illegible] గొనుటకై [illegible]

బాలురకు విందు

దానశీలురగు రాయబహద్దర్ లక్ష్మీనారాయణ రాంగోపాల్ శేటుగారు, మహాత్మా రామచంద్ సాధువుగారి ప్రోత్సాహము వలన వారితోటలో సుమారు రెండు గంటలవరకు ఇదివరలో ప్రకటించిన విధముగా ౧౫ సంవత్సరములలోపు బాలుర కిందరకు పూరీలు మిఠాయీలతోను తృప్తులగునట్లు భోజనములు పెట్టి బాలుర సంతోషపెట్టిరి. హైదరాబాదు నుండి గూడ బాలురను ప్రోత్సహించి మోటారులపై తీసికొని వచ్చిరి. సికింద్రాబాదులో అన్ని ప్రాంతముల నుండి సుమారు మూడువేలమంది బాలురు విందునకు విచ్చేయుట మిగుల శ్లాఘనీయము. ఇంతసంఖ్యగల బాలురను సంతోషపుష్టులను చేయుటకు శ్రీ సాధువుగారే కారకులగుటచే వారిని గూర్చి యెన్ని ప్రోత్సాహ మెంతయు కొనియాడ దగియున్నది. కీర్తిశాలురగువారి వలన పాపరహితులైన బాలురను సంతోష పెట్టుటవలన, సర్వేశ్వరుని కృపచే సర్వజనులును సుఖముగా నుందురనుట మిగుల శ్లాఘనీయము గదా! ప్లేగువ్యాధి వచ్చియుండు సమయమున శ్రేయమొదవ ప్రయత్నిమున్న ప్లేగువ్యాధి నివారణ మగునని యదంగి క్రియా రూపమున నెరవేర్చినారో ఇదియొక మహత్తరమైన కార్యమని తలంపవలయును.

ప్లేగు

ప్రస్తుతము సికింద్రాబాదులో కొండపేఠ్, నల్లగుట్ట, ఇమాంబావుడి, పాన్‌బజారు, బోయిగూడ, క్రొత్త బోయిగూడ మొదలగు ప్రాంతములలో ప్లేగు వ్యాపించియున్నది. ప్రజలు ఆయా ప్రాంతముల వారు గృహములకు తాళములు వేసి క్యాంపులలో వసించుచు తిడీయుచు గుడిసెలలో కాలము గడుపుచున్నారు. ౨౮ వ తేదిని అంతమయ్యే వారములో ౧౩ గురు వ్యాధిగ్రస్తులును, ౨౨ గురు మృతులైన వారుగా కనబడుచున్నారు.

ఈ దినమున క్రొత్త బోయిగూడలో నొకడు మాత్రమే వ్యాధిగ్రస్తుడై చనిపోయెను. మిగిలిన ప్రాంతములలో క్రొత్త కేసులు లేవు. వైద్యశాలలో యింకను నలుగురు మరణించిరి. ప్రజలు ప్లేగుటీకాలు తీయించుకొనుచున్నారు. ఇంతవరకు ౨౫౯౭ గురు ప్లేగు టీకాలు దీయించుకొన్నారు.

సికింద్రాబాదు నగరము పారిశుద్ధ్యమున వెనుదీయుచున్నది, ఈ ప్లేగువ్యాధి బాధకు కారణము, వీధి వీధికి, ౩, ౪ కల్లు సారాయి దుకాణముల యలంకారముచే గలుగు భగవంతుని యాగ్రహమనియే తలంచవలెను.

(ఒక విలేఖరి)

పరిశ్రమల శాఖాధ్యక్షుల యధికారము

పరిశ్రమల శాఖాధ్యక్షులు ... కోర సంఘము యొక్క ఫస్టుగ్రేడు గుమాస్తాలకు ఒక నెల సెలవు నిచ్చుటకును, వారి స్థానే ఆకాలమున నితరుల తాత్కాలికముగ నియమించుటకును అధికారమొసంగ బడినది.

పిక్తాలుగారు

వీరు ఇంగ్లండునుండి ఆబాన్ ౨౪ వ తేది రాత్రి మెయిలులో రాగలరని తెలియుచున్నది.

రైలుబండ్ల కాలము

అక్టోబరు ౧వ తేది శనివారము నుండి రైలుబండ్ల కాలమునందు కొన్ని మార్పులు చేయబడినవి.

... ...

హుసేన్ ... ... గండీల ... గారిని పత్రికల ... మిస్టర్ ... ...

ప్లేగు ...

సెప్టెంబరు ౨౫ తే. బేగంపేటనందు ఒకడు వ్యాధిగ్రస్తుడై ఒకడు మరణించెను.

రామమోహనుని పుణ్యదినము

నిన్న నాయంత్రము (౨౭—౯—౨౭) బ్రహ్మసమాజ మందిరమున రాజా రామమోహన రాయల పుణ్య దినోత్సవము జరుపబడినది. వర్ధ్యాల్ మోహన్‌లాలు ... మహానసుగా ... అధ్యక్షత వహించి ... తయు నిండియుండెను. శ్రీయుత వెంకన్నదొరగారు కార్యక్రమారంభ మొనర్చిరి. శ్రీ చంద్రాచార్యులుగారు ఉపన్యాసము నిచ్చిరి. శ్రీయుతులు ... ... మంతరావు గారు ఇంగ్లీషునందు రామమోహనుని జీవిత మును ప్రశంసించిరి. ... వివిధ మతములందు స్నేహభావము కలిగించుటకై ... ఒక ఉపన్యాస మిచ్చిరి. ... బ్రహ్మసమాజము ... గొప్పతనమును శ్లాఘించిరి.

ప్లేగు నివారణకై ధనము

మన ప్రభుత్వమువారు ప్లేగు నివారణకై ౧౧ వేల రూపాయిలు మంజూరి చేసినట్లు ఆసోసియేటెడ్ ప్రెస్ వార్తవలన తెలియుచున్నది.

సర్ అక్బరుల్ ముల్కు బహాదురు

కిరక డాక్టరు ... గారు శస్త్రచికిత్స చేసిరి. ఇప్పుడు వీరు ఆరోగ్యము పొందుచున్నారు.

బీదలకు సహాయము

తిరుమలగిరి నందలి కొలురాం అందుకో కంట్రాక్టరులు బీదలకు అంత్య సంస్కారముల కొఱకు రు॥ ౭—౫—౦ నొసంగెదమని ప్రకటించుచున్నారు. సహాయము కోరువారు సర్టిఫికేటుపంపి కోరవలయును.

శాసనసభ అధికారేతర సభ్యులు

మహమ్మదు అక్బర్ సా॥ బారెట్లా, గుండేరావు గారును శాసనసభకు ౧౩౩౬ ఫ॥ ఆబాన్ ౧౮ వ తేదినుండి ౧౩౩౮ ఫ॥ ఆబాన్ ౧౭ వ తేది వఱకు రెండు సంవత్సరములు సభ్యులుగ నెన్నుకొన బడిరి.

పిక్టోరియల్ హైదరాబాదు

ఈ చిత్రపటములు సంపుటము ప్రకటించుటకు ఇచ్చట ఉన్న లాథికారులు సహాయపడుటకు వాగ్దత్తమొసంగినట్లు తెలియుచున్నది.

కాలమాన నివేదిక

సెప్టెంబరు ౨౨ వ తేదితో అంతమగు వారమున రాష్ట్రమంతటను వర్షము కురిసినది. సగటున ౨. ౩౧ ఇంచులు పైరులు బాగుగా నున్నవి. మహబూబునగరు, వరంగల్లు, ఆదిలాబాదు జిల్లాలలో అచటచట పశువ్యాధి గలదు. లింగస్వామి ... వారి ... యందు ౪౧౨ మంది పనిచేయుచున్నారు. కిరిధన్వానులందు ౩౪౭౩ గురికి ఉచితసహాయము చేయబడినది.

నదరుమహాసభ ప్రకటన

౧౩౩౫ ఫ॥ హిసాబు, ఫినాన్సు సిరస్తాల ఆహవాలు సంపుటము ప్రకటింప బడినది. దీని వెల రూ ౨-౦. ఈ కార్యాలయశాఖా కార్యస్థానమున విక్రయించ బడును.

శ్రీమహాకాళి నవరాత్ర్యుత్సవము

శ్రీ ప్రభవ నామ సం॥ ఆశ్వయుజ శు॥ ౧ మంగళవారము తా॥ 27 సెప్టంబరు 1927 మొదలుకొని శు॥ ౧౦ గురువారము వరకు హైదరాబాదు లాలదర్వాజ శ్రీ మహాకాళి మందిరములో ప్రతి దినము జరుగనున్నది. శ్రీ మహాకాళీ నవరాత్ర్యుత్సవము ... మహోత్సవము ... ... సహాయము ... ... ప్రార్థించుచున్నారము.

ఉత్సవకార్య క్రమము

ప్రాతఃకాలము

శు॥ ౧ మంగళవారం ౩ నుండి ౫ వరకు స్థాపన ౭ నుండి భజన

శు॥ ౨ బుధవారం ౩ నుండి ౫ పూజహోమం		
శు॥ ౩ గురువారం	,,	,,
శు॥ ౪ శుక్రవారం	,,	,,
శు॥ ౫ శనివారం	,,	,,
శు॥ ౬ ఆదివారం	,,	,,
శు॥ ౭ సోమవారం	,,	,,
శు॥ ౮ మంగళవారం	,,	,,
శు॥ ౯ బుధవారం	,,	,,

శు॥ ౧౦ గురువారం ౬—౭ హోమము ౯—౧౦ ధ్వజస్థాపన ౧౨—౨ బీదలకు అన్నదానము.

సంధ్యాకాలము

౬ నుండి ౭ న్యాయమూర్తి పండిత కేశవరావు గారి ఉపన్యాసము ౯—౧౨ భజన.

౬—౭ గ్రామఫోను ౯—౧౨ భజన రాంధున్.

౬—౭ సేటు లాల్‌జీ మేఘజీ గారి యధ్యక్షతలో మ్యాజికలాంతరు తెఖానెజన ద్వారా అహింసా ధర్మోపదేశము ౯—౧౨ రాంధున్ భజన.

౬—౭ న్యాయమూర్తి పం॥ కేశవరావు గారి ఉపన్యాసము ౯—౧౨ భజన రాంధున్.

౬—౭ మాడపాటి హనుమంతరావు గారి ఉపన్యాసము ఆంధ్రములో ౯—౧౨ భజన.

౬—౭ ఆర్య పుత్రి పాఠశాల బాలికల భజన ఉపన్యాసము ౯—౧౨ భజన రాంధున్.

౬—౭ ధర్మోపదేశము పం॥ నారాయణ ప్రసాదు పం॥ రంగలాల్ గార్ల భజనోపదేశము.

౯—౧౨ భజన రాంధున్.

౬—౭ గ్రామఫోను ౯—౧౨ భజన రాంధున్.

౬—౭ సాత్విక పూజను గురించి ఉపన్యాసము

౬ నుండి శ్రీమహాంకాళి సేవ విసర్జనము

ఇట్లు దర్శనాభిలాషి

హేంసింగ్ గారి పుత్రుండగు కిష్టసింగ్ పూజారి

మనవిద్యా సమస్యలు

(ఒక విద్యాభిమాని)

మనవిద్యా మహాసభ త్వరలోనే హైదరాబాదునందు సమావేశము అగుచున్నది కనుక మన మాలోచించ వలసిన విద్యా సమస్య లేవో తెలిసికొనుట అత్యవసరము ఇట్టి యంశములను దేశ సోదరులు బాగుగ విచారించి క్రమమైనవిగా తోచినచో విద్యా మహాసభ కార్య నిర్వాహకులకు తెల్పి, తీర్మానములు చేయించుట చాల అవసరము మొట్టమొదటి సమస్య

(౧) జన సామాన్యమున విద్యావ్యాప్తి

ఈ విషయమున మన విద్యా శాఖవారును ప్రభుత్వమువారు చాల కృషి చేయుచున్నారు సంవత్సరమునకు (౭౦) లక్షలు వ్యయము అగుచున్నది కదా ఇట్లయ్యును మనలో చదువుచున్నవారు నూటికి మూగ్గురేనట గడచిన (౫౦) సంవత్సరములలో (౫) జనపరి గణనలు జరిగినవి. ఈ అర్ధ శతాబ్ద కాలపు (౫) నివేదికలలోను చదువు నేర్చినవారి సంఖ్య నూటికి రెండునుండి మూడు లోపల అటునిటు అల్లలాడుచున్నదే కాని నాల్గు ఐదు కైనను రాలేదు సంవత్సరమునకు (౧౦) లక్షలుమాత్రము ఖర్చు చేయుచున్న కాలములో తేలిన (విద్య వచ్చినవాని) సంఖ్యకు, (౭౦) లక్షలు ఖర్చు చేసిన కాలములో తేలిన సంఖ్యకు భేదము విశేషములేదు అట్లైతే ఇక గతియేమి? నూటికి నూర్గురు అనగా దేశీయులందరు చదువు నేర్చినవారు కావలయును గదా? ప్రభుత్వాదాయములో నూటికి (౧౦) పోష్టున ఖర్చు చేసినను మనగతి నూటికి (౩) మీదనే యుండిన ఎక్కువ మంది జనుగవలసిన పనియేమి? ఇక రెండవసమస్య

(౨) ఖాస్గీ పాఠశాలలమీద ఆంక్ష

"అసలే మర్కుడు, అందులో దగ్గు పడెను" అన్నట్లు మన దేశములో చదువే వ్యాపించకుండ ఉండగా ప్రభుత్వమువారి అంగీకారము పొందనిది ఖాస్గీ పాఠశాలలు పెట్ట వలదనియు ముందు పెట్టినను ఇప్పుడున్న ఖాస్గీ పాఠశాలల విషయమున అంగీకారము మూడు నెలలలో పొందక పోయినను పాఠశాలలు పోలీసువారి ద్వారా ఎత్తివేయ వలయుననను ఖానూను ఒకటి ఏర్పడి యుండెను ఇది ఉండగా క్రొత్త ఖాస్గీ పాఠశాలల నెవరు స్థాపింప సాహసింతురు? ఖాస్గీ పాఠశాలలు విరివిగా ప్రజల వ్యయముపైన స్థాపింప బడినగాని జన సామాన్యమున విద్యా వ్యాప్తికి మార్గమేది? ప్రభుత్వమువారీ విషయమున ఇంక ఎంత వ్యయము చేయగలరు? ఎన్నియో ప్రభుత్వ శాఖలుండెను వాని కొరకు ద్రవ్యము వలదా? ఖాస్గీ పాఠశాలలపైన వచ్చిన ఆంక్షను తొలగింపుడని జనులు ప్రభుత్వము వారిని ప్రార్థించిరి కాని మరికొందరు సభచేసి ఆంక్ష వుంచేనే మంచిదనియు ఇట్టి మంచి ఖానూను ప్రయోగించినందుకు ప్రభుత్వము వారికి కృతజ్ఞత తెలుపుచున్నామనియు తీర్మానించి ప్రభుత్వమునకు తెల్పిరి ప్రభుత్వమువారు ఎటు తీర్మానించ వలెనో తోచక మూకీభావము వహించిరి సుమారు రెండేండ్లు గడచి పోయినది రెండు పక్షముల వారును సంతోషించిరి. పర్యవసానములో ఇప్పటికీ ఖాస్గీ పాఠశాలల మీద ఉన్న ఆంక్ష పోనలేదు ఇప్పటి ఆంక్ష లేక పోతే, ఖాస్గీ పాఠశాలలు లేచవి. ఖాస్గీ పాఠశాలలు పోతే పల్లెటూళ్లవారి చదువు పాడై పోతుంది. ఈ విషయమున జరుగ వలసినదేమి? ఇక మూడవ సమస్య

(౩) నిర్బంధ ప్రారంభ విద్య

జన సామాన్యమున విద్య బాగుగా వ్యాపించ వలయునన్న నిర్బంధ ప్రారంభ విద్య అత్యవసరము "జీతము తీసికొనకుండ చదువు చెప్పెదాము చదువుకొండి" అంటే తెలిసికొనే అంత ఉత్సాహము లేని దేశములో "పిల్లలను ఇన్నియేండ్లు బడికి పంపించి తీరవలెను, లేని పక్షమున శిక్షించెదము" అను పద్ధతి అవసరము మైసూరు బరోడా మున్నగు మంచి దేశీయ రాజ్యములలో ఈ పద్ధతి వలననే కొలది సంవత్సరములలో నూటికి (౧౨), (౧౪) వరకు చదువుకొనిన వారు ఏర్పడిరి దేశీయ రాజ్యము లన్నిటిలో పెద్దదైన నిజాం రాష్ట్రములో ఈ నిర్బంధ పద్ధతి ఎంతి అయినా అవసరమున్నది మన ప్రభుత్వమువారు అనుగ్రహ పూర్వకముగా ఉచిత ప్రారంభ విద్య చెప్పుచున్నారు కాని నిర్బంధములేనిది వృద్ధి కలుగదని నాగరికుల మతము అట్లయినచో మన దేశమున దీనిని ప్రవేశ పెట్ట వలయునా, వలదా? ఇక నాల్గవది

(౪) ప్రైమరి పాఠశాలలలో మాతృభాష

ప్రభుత్వమువారిప్పుడు ఏర్పరచిన విద్యా విధానము ప్రకారము ప్రైమరి పాఠశాలలందు ఇన్ఫెంటు, మొదటి తరగతి కాగానే ఉర్దూ మాతృ భాష కాని బాలురకు కూడ ఉర్దూ నేర్చుకొన వలెనని చెప్పుచున్నది మన ఊళ్లలో (౫) ఏండ్లకు అక్షరా భ్యాసము చేసి ఇన్ఫెంటు తరగతిలో బాలుని చేయుదురు ఆరవ ఏట మొదటి తరగతి పూర్తి యగునను కొందము ఏడవ యేటనే క్రొత్తదగు రెండవ భాష నభిసాధము నేర్వ గలడా? ఉర్దూ వాక్యముల కర్థము తెలుగులో చెప్పించుకొని అవగాహన చేసికొన గలడా? అంత తొందర యేల? ప్రైమరీ తరగతులలో చదువంతయు మాతృ భాషలోనే చెప్పినచో బునాది బాగుగ నుండి మొదటి ఫారమునుండి రెండవ భాష ఆరంభించ వచ్చును కదా ఇంగ్లీషు ఇలాకాలో అట్లే చేయుచున్నారని తెలియు చున్నది చేయుచున్నా సరే, లేక పోయినా సరే ఈ ఏర్పాటులకై మనము యత్నించ వచ్చునా కూడదా? కూడదను కొన్నచో బాలుర మెదడులు త్వరగా చెడిపోయి ఉన్నత విద్య నభ్యసించుటకు అటంకములు కలుగు నేమో? దేశసోదరులు ఎందునకీ విషయము నాలోచింప కున్నారు? అయిదవ సమస్య

(౫) మిడిలు స్కూళ్లలో మాతృభాష

మొదటి, రెండవ, మూడవ ఫారములలో నేర్పబడు భూగోళము, దేశ చరిత్ర, రేఖాగణితము, బీజ గణితము, అంక గణితము, ప్రకృతి శాస్త్రము మున్నగు వైజ్ఞానిక విషయములు బాలుర మాతృ భాషలో నేర్పి, ఇతర భాషల సాహిత్యము మాత్రము నేర్పుట చాల మంచిదనియు, పైన చెప్పిన తరగతులలో ఇతర భాషల ద్వారా విజ్ఞాన విషయములు నేర్పినచో బాగుగ అవగాహన కావనియు ఇంగ్లీషు ఇలాకాలో నిర్ణయించి, మూడవ ఫారము వరకు ఇట్టి విషయములను బాలుర మాతృ భాషలోనే నేర్పు చున్నారు. వారిమాట [illegible] దేశభాషలోనే [illegible] విజ్ఞాన విషయములను [illegible] విద్యాలయమును [illegible] మన ప్రభుత్వ [illegible] ఈ [illegible] మన ప్రభుత్వము వారాశ్చర్యకరమైన [illegible] ఉర్దూలో [illegible] విద్య లు బి ఏ ఎం. ఏలలో నేర్పు చున్నారు. కదా! అయితే బి. ఏ వరకైన పోయినను, మిడిలు ఫారము వరకైన విజ్ఞాన విషయములను ఆంధ్రులకు ఆంధ్రమున, మహారాష్ట్రులకు మహారాష్ట్రమునను కన్నడులకు వారి భాషలోను నేర్పుడని మనము ప్రభుత్వము నడుగ కూడదా,

---

హైదరాబాదు విద్యామహాసభ

(నిజాం విజయపత్రిక)

కాని ఇచట జరుగనున్న సమావేశమునకు పూర్వము జరుగు సమావేశముయొక్క చర్య, ఆ మహాసభయొక్క కార్య నిర్వాహక అంగ సర్కారు అధికారులకు గలిగి యుండిన ప్రాబల్యము, ప్రజాపక్షము వారు దానిలో ప్రవేశించ కుండుటకై జరుగుచున్న మంత్రాంగములు, నిర్వాహకుల కార్యవిధానము, కొద్దిలో చెప్ప వలయు నన్నచో విద్యా విషయక విధానము నందుకూడ సర్కారు వారిష్ట ప్రభావమే నిలిపి యుంచవలయు ననునట్లుకూడ కనబడుచున్న పద్ధతి, ఈ కారణము వలన ప్రస్తుతము ఈ మహాసభ విషయమున జనాభిప్రాయము ఎక్కువ అనుకూలముగా ఉండుట సాధ్యముకాదు.

మహాసభా కార్యనిర్వాహకులు ఇదివరకు ఏడు సమావేశములు జరిపియుండిరియు, తమ నివేదికలు ప్రచురించినట్లు మాకుమాత్రము తెలియదు మహాసభవారు ఇదివరకు జనులనుండి (౪౦) లేక (౫౦) వేల రూపాయల చందాలు చేసినట్లు తెలియుచున్నది కాని ఆద్రవ్య మెట్లు వినియోగింప బడుచున్నదో ప్రకటించు క్రమము నిర్వాహకులు ఇంకను తీసికొనినట్లు కానరాదు. మరియు అధికారుల యొక్క స్వభావ వైచిత్ర్యము జనులకు తెలిసి యుండినందున ఈ విషయమును అడిగి తెలుసు కొనుటకైనను ఎవరును సాహింపరు. మాకు తెలిసిన దేమనగా, ఆద్రవ్యమునుండి విద్యార్థి వేతనము లియ్యబడు చుండును. ఎవరికి యియ్యబడినవి? ఎంతవరకియ్యబడినవి అను సంగతులు మాత్రము ఎవరికిని తెలిసినట్లు కానరాదు

ఇట్టి స్థితిలో ఇప్పటి విద్యా మహాసభవలన జనులకేమి యుపయోగము కలుగు? జనులు ఇట్టి సభకు ఏల సహాయము చేయ వలయును? ఇట్టి మహాసభల వలన, జనుల దృష్టి ప్రకారము, విద్యాభివృద్ధికి గడ్డి పోచయంత లాభమైనను కలుగునట్లు లేదు కార్య నిర్వాహకుల ఇకమీదను ఈ మహాసభా చర్యలందు స్వతంత్రముగ పాల్గొనునట్లును తమ తీర్మానములను ప్రవేశ పెట్టునట్లును అవకాశము జనుల [illegible] ఇచ్చినప్పుడే. అట్లు వీలు కలుగనిచో, లేక [illegible] సర్కారు ప్రభుత్వమువారి పాలిసీ Policy విద్యా విషయమున [illegible] [illegible]

జాబులు

(౧)

(ఈ క్రింది లేఖ ప్రకటనార్థము మా హను మంతరావు గారిచేత మా కంపబడినది గో. ప. సం.)

హైదరాబాదు విద్యా మహా సభా కార్యాలయము
నిజామ్ (౩౨) తారీఖు ౧౯ అబాన్ ౧౩౩౮ ఫ
మ రా. హనుమంతరావు గారి సన్నిధికి —

తమరు పంపిన (౧౨) అబాన్ ౧౩౩౮ నాటి లేఖ అందినది. తమరు చూపిన సానుభూతికి కృతజ్ఞ తాభివందనములు, తమ సూచనలన్నియు లాతూరు కార్యనిర్వాహక సభలో ఆలోచన కొరకు పెట్టబడును సభాసదులు తప్పక ఈ విషయములను గూర్చి శ్రద్ధ వహింతురని నా నమ్మిక

అధ్యక్షుని యొన్నిక గతి కార్యనిర్వాహక సభ లోనే మహా సభాసమావేశ విషయముతో పాటు తీర్మానింపబడినదను సంగతి మనవి చేయుట అవసర మైయున్నది. మహా సభయొక్క ముఖ్యోద్దేశములను పరించి, సానుభూతితో హితైషుల పంపు సూచనలను ప్రధాన కార్యనిర్వాహక సభ ఎప్పుడును మిత్రభావ ముతో స్వాగతమొసగునని తమకు నమ్మకముగా తె లుపుచున్నాను. తమ శ్రద్ధ సానుభూతులకుగాను మర ల కృతజ్ఞత ప్రకటించుచున్నాను

సయ్యద్ ఖుర్షీదలి
గౌరవ కార్యదర్శి

(౨)

(ముషీరె దక్కను నుండి)

లాతూరు విద్యా మహా సభకు అధికారికముగ (గైర సర్కారి) వారు అధ్యక్షులుగా నుండుట యు క్తమనియు, మౌల్వీ మహమ్మద్ అస్గర్ సా|| బి ఏ బారిష్టరు గారు అధ్యక్షతకు తగిన వారనియు, ముషీరె దక్కను లో (౧౫—౧౨—౩౮) ప్రకటింపబడిన లేఖయందలి విషయములతో ఏ క్రింది వా రేకీభవించి నారు


(౧) కేశవరావు హైకోర్టు వకీలు
(౨) లక్ష్మణరావు బి ఏ ఎల్ ఎల్ బి
(౩) బి ఏ పాటీలు
(౪) రంగరావు, హై వకీలు
(౫) గంగాధరరావు "
(౬) బి శ్రీనివాస శర్మ బి ఏ బారిష్టరు
(౭) వినాయకరావు విద్యాలంకారు ఎల్ ఎల్ బి బారిష్టరు
(౮) రత్నాకరరావు హై వ
(౯) [illegible] హై వ
(౧౦) [illegible] హై వ.
(౧౧) మౌల్వీ [illegible] బి. ఎ. [illegible]
(౧౨) [illegible] బి ఏ ఎల్ ఎల్ బి ,,
(౧౩) గోపాలరావు ,,
(౧౪) అంబాదాసరావు
(౧౫) అంతరాముచిగ్రిర రావు ,,
(౧౬) హరిహరరావు మాల్ ,,
(౧౭) గోవిందరావు కోర ,,
(౧౮) నరహరిరావు బి ఏ ఎల్ ఎల్. బి ,,
(౨౦) శ్రీనివాసాచారి ,,
(౨౧) పి అంబాదాసరావు ,,
(౨౨) విశ్వేశ్వరనాథ్ బి ఏ ఎల్ ఎల్ బి
(౨౩) మా హనుమంతరావు

[illegible]

రంగీలా రసూలు
మహాత్ముని వ్యాసము

,, ఈ కరపత్రమును గూర్చి నా అభిప్రాయము ను తెలుపవలెనని, వివేకులును అవివేకులునగు విలేఖ రులు వ్రాసిన ఏమీయున్నను నేనింతవరకును మా నమున్నను వహించి యుంటిని. ఆ విలేఖరులకు నేను తగినరీతిగా టపాలోనే ప్రత్యుత్తరములను వ్రాయు చుంటిని. ఇటీవల వీరిగోల చాల హెచ్చిపోయినది. నాకువచ్చెడు లేఖలకు మితిలేకుండ పోయినది. విడివిడి గా ప్రత్యుత్తరముల నిచ్చుటకు కాలవిగాకుండ పోయి నది. ఈ కరపత్రము ముద్రింపబడిన విషయము చాల కాలము క్రిందటనే చాలమంది మహమ్మదీయులకు తెలిసియున్నది. నాకొక ప్రతిచేరినది. నేను దానిని చదివి యొకవిమర్శ వ్రాసితిని. ౧౯౨౪ జూను ౧౯ తేది ఎంగుయిండియాలో నావిమర్శ ప్రకటింప బడె ను. కొందరు మహమ్మదీయులు ఆర్యసమాజమును దూషించుచు కొన్ని కరపత్రములను ప్రకటించిరి. అం దువలన మీ మీకరపత్రమును ప్రకటింపవలసి వచ్చిన దని ఆర్యసమాజము వారు కొందరు నాకు పంపిరి. దానిని గూడ నేను చదివితిని. వానిలోని వ్రాత పరమ అసహ్యముగా నున్నది'' అని మహాత్ముడు వ్రాసినలేఖ నేను ౨౨ తేదీ వెలువడిన ఎంగుయిండియాలో ప్రక టింప బడెను.

నాకు ఆర్యసమాజము నందు చాల గౌరవము కలదు. కానినేను సమాజసత్కార్య ప్రణాళికను దయా నందఋషిని శ్రద్ధానందస్వామిని గూర్చి వ్రాసినవిమర్శ లో నొక్క మాటనైన మార్చుకొనుట కంగీకరింపను. సమాజమునందలి లోపములు తొలగి అదియింకను బా గుగ మానవ సేవచేయవలెనను కోరికతో మిత్రుడను గానే ఆవిమర్శను వ్రాసితిని. సమాజము పరమతముల పట్ల సమానమును చూపవలెను. అనుచితములగు గ్రంథ ములను నిలిపివేయ వలెను. ప్రచారకుల చర్యలను పరి శీలించు చుండవలెను. నాకు శుద్ధిని మానవలెనని నేను కోరను గాని కొన్ని పద్ధతులను మార్చుకొన వలెనని ఆర్యులను మహమ్మదీయులను గూడ నేను కోరెదను. మహమ్మదీయులు అన్యమతముల వారిని అనుచితముగ నిందించుట వలన వారికిని వారి మతమునకును గూడ నష్టి తునకయును కలుగను. న్యాయమూర్తి మహీపు సింగు గారిని నిందించుట కేవల మనుచితము. న్యాయ మూర్తులు స్వతము దొరతనమువారి ప్రోత్సాహముననుసరించు యుందురుగాని ప్రజలు వారిని నిందించుట అవమానించుట యన్న సువర్ణ అనుచితములు. ఇట్టివి జరిగినచో న్యాయ పరిపాలనమునకే అభ్యంతరము కలుగగలదు. మతీప్రవిరుమార్ శర్మగారు కంగీలా రసూలు కరపత్రమును తీర్పుముగా విరసించెను గాని ఆ పుస్తకము ప్రకారము ముద్రాయిని శిక్షించుటకు తగిన శిక్షాకారము లేదని అభిప్రాయము పడెను. మహమ్మదీయులు న్యాయమూర్తు ల భిన్నాభిప్రాయముల గూర్చి వాదము చెల్లదు. సాధారణముగా న్యాయమూర్తులు భిన్నాభిప్రాయ ముల నిచ్చుచునే యుందురు. ఇట్టియెడ పరిశ్రమించివి లేవని ఆందోళనము చేయుట యనుచితము. కావున్నను గాని అదిగూడ అనుచితమని నా అభిప్రాయము దొరతనమువారి సహాయమును కోరగూడదనియే నా అభిప్రాయము. కావుననే నేనట్టి న్యాయస్థానములను మేము బహిష్కరించితిమి. ఇప్పుడు నామాట వినువా రెవరని నేను బాగుగా నెరుగుదును. కావున నేను మౌ నముతో భగవంతుని ప్రార్థించుటయే కర్తవ్యము. కా వున నేను నిరంతరము ప్రార్థించుచునే యుందును. పవిత్ర హృదయముతో ప్రార్థించినచో భగవంతుడు తోడ్పడక మానడు. (ఆంధ్ర)



శ్రీ ఆంధ్రవాణి గ్రంథాలయము మక్తల

మాజిల్లా అబ్కారి శాఖ స్పెషల్ కలెక్టరు గారగు శ్రీయుత రంగారెడ్డిగారు బకాయి వసూలు చేయుటకు వచ్చి యుండిరి. ఒకనాడు శ్రీయుతుల దగ్గరకు వెళ్లి మా నిలయమును వీక్షింప గోరితిమి. శ్రీయుతులు విద్యాప్రియులు కావున తక్షణమే యంగీకరించి నాటి సాయంత్రము సుమారు ౫౦॥ ఉలకు స్థానిక తహసీల్దారుగారును డాక్టరు గారును నిలయమునకు విచ్చేసిరి.

కలెక్టరుగారు నిలయ పరిస్థితులనెల్లను సమగ్రముగా గ్రహించి దిగువ యభిప్రాయము నొసంగుచు రూ ౫లు విరాళ మొసంగి తమ విద్యాభిమానమును వెల్లడి చేసిరి.

అభిప్రాయము

ఈ గ్రంథాలయమును జూచి చాల యానందించితిని. ఇంతచిన్న గ్రామములో ౫౦౦ ఆంధ్ర పుస్తకములును, వాటితో ౭ ఆంధ్ర, దిన, వార, మాస పత్రికలు ఆంధ్రులకు బహులాభ కరము. వీటితో బాటుగా పుస్తకము లున్నయెడల న్యాయ విచారములగురించి చాల లాభకరముగును కాని ఆదాయము చాల తక్కువగా నున్నది. వృద్ధిలోనికు ప్రయత్నించవలయును.

ఇట్లు

Sd. బి రంగా రెడ్డిగారు

ఇంత మాత్రముగా శ్రమయని దలంచక మా నిలయమునకు దయ జేసినట్టి మహాశయుల కండజేసి కృతజ్ఞతా వందనము లర్పించు చున్నాడ.

ఇట్లు

వి పాండు రంగయ్య

గౌరవ కార్యదర్శి

కాలస్థితి

ఉత్తర కార్తె ప్రవేశమయిన నాటి పగలంతయు తీవ్రమైన యెండలు గాయుచు రాత్రికి మేఘము లావరించి వర్షములు గురియు చున్నవి. చెఱువుల యందు జలమునకు నిల్వ లేకపోవుట యీ వర్షములు ఇతరపంటల కంటె లాభ దాయకములు గాకున్నను పునాస చేలకు మాత్రము లాభ దాయకమని చెప్ప వచ్చును. ఇటుల నేయింకను కురియుచుండిన యెడల నువ్వులకు నష్టము వాటిల్లునని భయము.

వైశ్య సంఘము

ప్రతి సోమవారము శ్రీ నగరేశ్వరాలయములో వైశ్య సంఘము తరపున భజన సలుపబడును. ఇటులనే యెల్లప్పటికిని జరుగునట్లు చేయాల్సిన ప్రయత్నము చేయుచున్న వారికి ఇదియును గాక వర్తక [illegible] తక్కువ చేసిన బేరము కొంత వాపసు చేయుచుండుటచే స్థానిక వర్తకులు సంతోషించుచున్నారు.

కన్నెగుడ్డు జూటి వడుట

మహా రయిన సంవత్సరముల నాటిని కన్నె గుడ్డు రెండును యూడి వడినవి

జనగామ తాలూక

(స్వకీయ విలేఖరి)

జగద్గురువు

శ్రీశృంగేరి శంకర స్వాములవారు భాద్రపద బ॥ ౧౧ నాడు నర్మాబు పేటనుండి జనగామకు వేంచేసిరి. చుట్టుప్రక్కల గ్రామాదులనుండి బ్రాహ్మణులు మరియు వైశ్యులువచ్చి యథోచితముగా భిక్షలు జరిపిరి. స్వాములవారి దర్శనార్థమై అనేక జనము పలు వైపులనుండి వచ్చెను. కాని సామాన్యజనము కొంత దర్శనము లభించక నిరాశులై వెళ్లిపోయెను. ద్వాదశినాడు స్వాములవారు మాయాపృగ సంహార స్థానమును వీక్షించి శ్రీరామచంద్ర స్వామిని దర్శించిరి. భాద్రపద బ॥ ౧౩ నా డుదయమున జనగామకు విజయము చేసిరి. ఇచ్చట దేవీ నవరాత్రములు గడుపు కొని రెండవ తలమునకు విచ్చేయ గలరు.

కాలస్థితి

జనగామ తాలూకాలో పుష్యమి కార్తెనుండి పుబ్బకార్తె వరకు చినుకైన చినుకుబడలేదు. కనుక పునాసపైరులన్ని వాడిపోయినవి. చెరువులు కుంటలెండి పోవుటచే బావుల సాయములేని వరిచేనులు మాడిపోయి ఎక్కడిపైరు లక్కడ ఎండిపోయి నిర్జీవమాయెను. ఉత్తర కార్తె ప్రవేశ మైనప్పటి నుండి జోరు ధారా వర్షము లారంభమైనవి. ఆధాన్యము హస్తగత మగుట దుష్కరముగా నున్నది. రబ్బీ పైరులు పెట్టుటకు పొలము సేయుటకి నానలుఅవామ కూర్చబడినవి. వానలేని దినములేదు. కొత్తగ మహాత్మ్యము రోగాల సూచనలు స్ఫురించు చున్నవి.

పాముకాటు చికిత్స

యేజిల్లాలో గాని యేతాలూకాలో గాని యెన్ని ఆమడల దూరము పోవలయునుగాని ఒక మనిషికి పాము కరచినయెడల, తక్షణమే బింగంపల్లి గ్రామములో గంగుల లక్ష్మారెడ్డిగారికి ౧౫ రోజులలోగా చెప్పినచో శివ వసతి ప్రకారము మద్దతు చిర్న యించేసుకొని పుత్రరీయముమీదనె తోవతి కాపక యునను బట్టముడి వేసి కొన్ని యూడల యెంత విష సర్పము కరచినను విషమెక్కక నెమ్మదించును, పశువులకు పాము వచ్చినను వరదు మద్దతులోగా వచ్చి వారికి చెప్పవలెను.

అట్లాగ మూడుట చేసుకున్న ముడివిప్పి చేయున దెను. అని ఒకరు మాకు వ్రాయుచున్నారు.

హైదరాబాదు బజారు ధరలు

కోవారపు లక్ష్మారెడ్డి యాజారు వర్తకులు మహబూబుగంజ హైదరాబాదు.

ధరలన్నియు పల్లాలు,

పల్లా— ౧౨౦ పెద్ద తూకం

సేరు—౨౫౨ తులములు.

(అశ్వయుజ బ॥ ౨) ధరలు

పెద్దకందిపప్పు	రు॥ ౨౯ ౦ ౦
చిన్నకందిపప్పు కొత్తవి	౨౫ ౦ ౦
సానకరాంబియ్యము	౨౬–౨౭ వరకు
కోకిపిచోడిబియ్యము	౨౭–౨౫, ౨౫ ,,
దూలాయితి పలుకు పెద్దవి	౨౫ ౯ ౦
కీకసన్నబియ్యము	౨౬–౨౫, ౨౮ వరకు
గవుడబియ్యము	౨౫–౨౧–౨౪, ౨౮ ,,
పిచోడిబియ్యము	౫౧ ౦ ౦
ఆరుకోటుబియ్యము	౨౭–౨౫, ౨౫ ,,
రామసాగరాలు పాతవి	౨౮ ౧౨ ౦
సన్నమిరచి కొత్తవి	౭౦ ౦ ౦
ఉంకపప్పు	౧౫ ౦ ౦
మినుములు	౧౭ ౧౨ ౦
శనగలు	౧౫–౧౬, ౧౬ ౦ ౦
ఉలవలు	౧౭ ౧౧ ౦
యూర్పిగోధుమలు దేశంవి	౨౫ ౦ ౦
శరబతిగోధుమలు	౨౩ ౯ ౦
బక్సీగోధుమలు మంచివి	౨౯–౩౦ వరకు
మక్కగోధుమలు	౨౮ ౦ ౦
జలాలియగోధుమలు	౨౭ ౦ ౦
పచ్చజొన్నలు	౧౨–౧౫, ౧౩ వరకు
ఉల్లిగడ్డ	౯–౧౦ వరకు
మిర్చీలు తెల్లవి	౩౨–౩౩ ,,
పెసలునల్లవి పచ్చవి కొత్తవి	౧౯ ౯ ౦
గడ్డినువ్వులు	౨౫ ౯ ౦
తెల్లపులుసలు	
నల్లపులుసలు	౧౫ ౦ ౦
పసుపు	౧౭–౧౯ వరకు
బెల్లము	౨౬–౨౯ వరకు
కందులు	౨౦–౨౫, ౨౨ ౧౨ ౦
అలసందలు	౨౧, ౨౩ ౦ ౦
చింతపండు	౨౬–౨౭ వరకు
కుసుములు	౧౮ ౯ ౦
మెంతులు శే ౧౮	౪ ౦ ౦
ఆముదం శే ౧౨	౫ ౯ ౦
ధనియాలు శే ౧౬	౬ ౯ ౦
మంచినూనె శే ౧౨	౭ ౪ ౦
ఎల్లిగడ్డ శే ౧౨	౫ ౧౨ ౦
నెయ్యి శేం ౧ శే ౪౦	౩౬ ౯ ౦
నెయ్యి శేం ౨ శే ౪	౪౭ ౦ ౦
అల్లం శే ౧౨	౯–౧౩, ౩ ౦ ౦
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]

సులోచనములు



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా. అట్టిఖ్యాతిగల దృష్టి రోగ నివారకమై దోష నివారకమై గాంచుట కనుక యెల్లరులకు విశదమే గదా.

అవి మీసౌభాగ్యతకెంత హేతు భూతమో ఆలోచించితిరా? అట్టి కన్నులయందెట్టి రోగముండినను చాకచక్యముగ సంధించునట్లుండి అతిత్వరగ నలసిపోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నివృత్తిచేయు మందు యేది? ఈ రోగములు రూపుమాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద వజ్రశిలతో దొరుకును

రావల్ సులోచనములు కంపిని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపనీ"

యొక్క హిందూదేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోకుల్దాసు మాళ్జి

౨౦౧౫ శాహాఅలీస్ట్రీటు సికింద్రాబాదు (దక్కన్)

జగత్ప్రసిద్ధి చెందినది రిజిస్టరు చేయబడినది

దక్కన్ రాయల్

సినిమా

రెసిడెన్సి బజారు

శనివారము 24 సెప్టెంబరు నుండి

శుక్రవారము 30 వరకు

"గుణసుందరి"

చూపబడును.

ప్రతి శుక్రవారము మొదటి ఆటయందు ఆడవారికొరకు ప్రత్యేకించబడును



విత్తనములు — మొలకలు

టమాట

పలువిధములైన బీనిస్, గోబి, పెద్ద మిరపకాయ, గోబిపువ్వు, వంకాయ, మొక్కజొన్న, నోలుకోల్, బెండకాయ, బటాని, టమాట యింక ఇతర కూరగాయ, పుష్ప విత్తనములు మఱియు మొలక లమ్మబడును. తోటలువేయు విధములు దెలుపుటకును వృక్షముల గూర్చి సలహానిత్తుము వెలలు దెలుపు పట్టిక ఉచితము

ఎం.ఆర్ సిద్ధరామయ్య ఎఫ్ ఆర్ ఎచ్ ఎస్ (లండన్)

తోట వ్యవసాయ నిపుణుడు

సాయిబిరు హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,

బులెటిన్ ఆఫీసు సమీపము,

౧౩౦ జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

విండిలు

తెనుగు సనాతన ధర్మము	వెల.	1-0-0
,, సనాతన ధర్మ వీరిక	,,	0-1-0
హారలు (చిత్రకథలు)	,,	1-0-0

ములుగు వెంకటరమణయ్య,

ఖమ్మంమెట్టు (నిజాం).

వెంట్రిడైను

కొర్రోడైను, కాంఫొరోడైన్ కన్న మేలైనది.

కడుపునొప్పికిని, తిమ్మిరి వాయువులకును, పేగుల నొప్పులకును, కడుపుబ్బుటకును, అజీర్ణమునకును, దివ్యౌషధము కలరావ్యాధిపొడ చూపగనే యుపయోగించిన చాల మేలు చేయును దీనిని శిశువులకుకూడ నివ్వవచ్చును.

అన్నిచోట్లను లభించును మా ఏజంట్లవద్దకూడ దొరుకును

శేస్లిగే అండ్కో

హైద్రాబాదు.

సోలు మానుఫాక్చరర్సు—

జె. ఫోస్టు అండుకో

కెమిస్ట్సు, సికింద్రాబాదు.

కౌల్ల కుబూలియ్యతులు

మావద్ద నూతన విధముగ గ్లేసుగల రూబ్బాకీ. పెద్ద కాగితములపై ముద్రించిన కౌల్లు కుబూలియ్యతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. నూరు ప్రతులకు ౩ ౭ మాదిరి ప్రతులుకోరువారు అణాకిపోల్ చీటి పంపవలయును

గోలకొండ ముద్రాక్షరశాల,

త్రూపుబజారు, హైద్రాబాదు (దక్కన్)

వెలువడినది! వెలువడినది!!

ఆధునిక పాకశాస్త్రము

ఇది శరీరవైద్యశాస్త్రముల ననుసరించి పెక్కండ్రు వైద్యుల అభిప్రాయములగొని వ్రాయబడినది మొదటిభాగములో శరీరనిర్మాణాదికములు. రెండవభాగములో వస్తువుల గుణములు, ఏయేఋతువున యేవస్తువు బలమిచ్చునో వాని వివరములు, మూడవభాగములో పక్వాన్నములు, నానారీతుల పిండివంటలు, కూరలు, మాంసాహారములు, కోడిగ్రుడ్లు షర్బతులు, బిస్కట్లు పాల్యాలు, వీర్యవృద్ధి శరీరబలమున కనుకూలమగు పాకములు. వేదముల, హిందూ, మహమ్మదియ, క్రైస్తవుల వంటలన్నియు నిందు చూపబడినవి ఉర్దూ ఇంగ్లీషు గ్రంధములనుండి పెక్కు విధానములు తర్జుమా చేయబడినవి ఆంధ్రభాషయం దిదివరకిట్టిగ్రంధములేదు ప్రతియింట నుండదగినది. స్త్రీపురుషులకు బాలబాలికల కందరి కుపయుక్తము సుమారు 300 ల పుటలు. దళసరికాగితములు క్యాలికో బైండు ప్రతి 3-4-0, అట్టబైండు 3-0-0

విలాసము:—ఉస్మానియా ముద్రణాలయము,


నల్లగొండ (నిజాం)

ప్రభుత్వావసరములు పూర్తి జేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాజ బ్రదర్సు కమర్షియల్ బండ్లను పయోగించును జమైకాలోని కింగ్సటనునందున, బొంబాయినందున, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా నందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజన కారియని మీకే తేటపడును అందుచేత ఇతర రకముల బండ్లకన్న డాజ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయముగలవియు, అని చెప్పెదరు

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars The Post Offices at Kingston, Jamaica, at Bombay, India, at Capetown, South Africa, and several government departments in Australia—to mention only a few

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—*all tell a story of exceptional* efficiency All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car - - -
Dodge Brothers Touring Car - - - - -
Graham Brothers 1-Ton Chassis - - - - - - -
Graham Brothers 1½-Ton Chassis - - - - - - -
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ అండు మోటారు లిమిటెడ్

౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కను)

టెలిగ్రాం — మోటర్ ప్రెస్సు   టెలిఫోను నం ౨౧౨

DODGE BROTHERS COMMERCIAL CARS

REG. No N. 45.   REG No. M. 2188

గోలకొండ పత్రిక
మొగల్పురా హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౬

STAMP.

Printed and Published by S. Pratapa Reddy at the Golconda ...